క్లుప్తంగా

ఆలయానికి విరాళం



భిక్కనూరు: కాచాపూర్‌లో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయానికి గ్రామ నివాసి, మేడ్చల్ సబ్ రిజి స్ట్రార్ కామినేని రమేశ్‌రెడ్డి రూ.50 వేలతో పాటు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తన సొంత స్థలాన్ని విరాళంగా శనివారం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సొంత ఊరును అభివృద్ధి చేయడం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. రమేశ్‌రెడ్డిని శాలువా, పూలమాలలతో సత్క రించారు. గంగపుత్ర సంఘం ప్రతినిధులు, నేతలు రాజిరెడ్డి, దుబ్బరాజం పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత



బాన్సువాడ: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యా ర్థులు సామగ్రిని అందజేశారు. కేశవ మెమో రియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(కేఎం ఐటీ) హైదరాబాద్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు స్ట్రీట్ కేసెస్ హైదరా బాద్ అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి సామా జిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. తల్లిదం డ్రులు ఇచ్చిన పాకెట్ మనీని వృథా చేయకుం డా పేద విద్యార్థులకు సహాయం చేయాలనే సంకల్పంతో పాఠశాలకు రూ.80, 670 వేల విలువ చేసే సామగ్రిని అందజేశారు. వాటర్ ప్యూరిఫైర్, సౌండ్ సిస్టమ్, 30 ప్యాన్లు అంద జేశారు. ఉపాధ్యాయులు నరహరి, సాయిలు, రమాకాంత్, వెంకట్‌రావు ఉన్నారు.

స్థలం కేటాయించాలని వినతి



కామారెడ్డి టౌన్: నాయీ బ్రాహ్మణ సంఘం కోసం జిల్లా కేంద్రంలో స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించాలని జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శనివారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు విన్నవించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నారా యణపురం మహేందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్, గౌరవ అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్య క్షులు నాందేవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోండి



కామారెడ్డి టౌన్: జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థ లపై చర్యలు తీసుకోవాలని బీవీఎం, పీడీఎస్ యూతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు శనివారం డీఈవో ఎస్.రాజుకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో చాలా ప్రైవేట్, కార్పొ రేట్ స్కూల్‌లు అనుమతులు లేకుండా, మౌలిక వసతులు లేకుండా కొనసాగుతున్నాయని తెలిపారు. తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాబ్ మేళాకు భారీ స్పందన

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) పర్యవేక్షణలో ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. విప్రో, వరుణ్ మోటార్స్, ఏ-1, ఎంఎస్ఎన్, హెచ్-1హెచ్ఆర్, ఈఎంఆర్ఐ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు చేశారు. 350 మంది విద్యార్థులు ఇంటర్వ్యూ లలో పాల్గొన్నారు. వీరిలో 80 మంది అభ్య ర్థులు ఎంపికై ఉద్యోగాలను పొందారు. ఈ సం దర్భంగా కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్‌రెడ్డి మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ బాలాజీరావు, ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ కో-ఆర్డినే టర్ బి. మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

వరల్డ్ సైకిల్ డే

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని ఆయా గ్రామాల్లో వరల్డ్ సైకిల్ డే కార్యక్రమాన్ని ఎన్‌వైకేఎస్ ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా సం గం గ్రామంలో ఎంపీపీ పాల్త్య విఠల్ పాల్గొని సైకిల్ తొక్కారు. సైక్లింగ్ వల్ల శరీరం దృఢంగా మారుతుందని ఆరోగ్య సమస్యలు దూరమవు తాయన్నారు. వలంటీర్ సునీల్ రాథోడ్, ఏఎన్ ఎం వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో బడిబాట

సాక్షి నెట్‌వర్క్ :జిల్లాలోని పలు గ్రామాల్లో శని వారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 5 నుంచి 14 ఏళ్ల బడిబయట పిల్లల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

కళాశాల ఏర్పాటు మరిచారా?

- మద్నూర్‌లో పలుమార్లు రాస్తారోకోలు, ధర్నాలు చేసిన విద్యార్థులు
- అయినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- ఎంపీ, ఎమ్మెల్యేల హామీపై ఎనిమిదేళ్లుగా ఎదురుచూపులు
- ఇంటర్మీడియట్‌తోనే చదువులకు స్వస్తి చెబుతున్న గ్రామీణ విద్యార్థులు



మద్నూర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు(ఫైల్)

మద్నూర్(జుక్కల్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పా టు చేస్తామని ఎనిమిదేళ్లుగా ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే తమకు ఇచ్చిన హామీని మరిచిపోయారా అంటూ విద్యార్థులు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. డిగ్రీ కళాశాల కోసం ఒకటి కాదు రెండు కాదు ఎనిమిది సంవత్సరాలు ఓపికతో ఉన్న తమ కల నెరవేరడంలేదని విద్యార్థులు, మండల ప్రజలు భగ్గుమంటున్నారు. డిగ్రీ కళాశాల కోసం గతంలో చాలా సార్లు మద్నూర్‌లో జాతీయ రహదా రిపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. ఉన్న త విద్య అందుబాటులో లేకపోవడంతో విద్యార్థు లకు డిగ్రీ చదువులు కలగా మారుతున్నాయి. ఇంట ర్మీడియట్ చదువులు అందుబాటులో ఉండడంతో ఎస్ఎస్‌సీ వరకు గ్రామాలలో చదువుకున్న విద్యా ర్థులు మండల కేంద్రంలో రాంసుఖ్ బాల్‌ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేస్తున్నారు. కాగా మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఉన్నత చదువు కలగా మారింది. దీంతో ప్రతి ఏడాది సుమారు రెండు వందలకు పైగా విద్యార్థులు ఇక్కడితోనే చదువులు ఆపేస్తు న్నారు. ఈ విషయమై విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు పలు మార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని విద్యా ర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బిచ్కుంద లేదా బాన్సువాడకు వెళ్లాల్సిందే..

డిగ్రీ కళాశాలకు వెళ్లాలంటే విద్యార్థులు 20 కిలోమీ టర్ల దూరంలో ఉన్న బిచ్కుందకు వెళ్లాల్సి వస్తోంది. బిచ్కుందలో సీటు దొరకకుంటే 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న బాన్సువాడకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు ఇక చదు వులకు స్వస్తి చెబుతున్నారు. ఇందులో బాలికలే అధికంగా ఉన్నారు. ఇక్కడ డిగ్రీ కళాశాల లేకపోవ డంతో డిగ్రీ చదువుల కోసం బిచ్కుంద, బాన్సు వాడ వెళ్లలేక చదువులకు దూరం అవుతున్నారు. బిచ్కుంద లేదా బాన్సువాడ వెళ్లడం సమయంతో పాటు ఖర్చుతో కూడుకున్న పని. దీంతో చదువు లకు ఇంటర్‌తోనే ఆగిపోతున్నాయి.



మద్నూర్‌లో డిగ్రీ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు(ఫైల్)

జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్ సింధే 2014 ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం 2015లో జూనియర్ కళాశాలలో నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల కోరిక మేరకు ఇక్కడ డిగ్రీ కళాశాల మంజూరు చేయి స్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ నీటి మూట లయ్యాయి.

త్వరగా ప్రారంభించాలి



ఇక్కడ డిగ్రీ కళాశాల మం జూరైతే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అందరూ డిగ్రీ చ దివేందుకు సౌకర్యంగా ఉం టుంది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. వెంటనే డిగ్రీ కళాశాలను ప్రారం భించాలి. – వైష్ణవి, మద్నూర్

స్థోమత లేక మానుకుంటున్నారు



ఎనిమిది ఏళ్లుగా విద్యార్థు లు, యువకులు, గ్రామ స్తులు డిగ్రీ కళాశాల కోసం పోరాడుతున్నారు. డిగ్రీ చద వాలంటే బిచ్కుంద లేదా బాన్సువాడ వెళ్లాలి. అంత దూరం వెళ్లి చదువుకునే స్థోమత లేక మధ్యలోనే ఆపేస్తున్నారు. – అజయ్, మద్నూర్

పట్టించుకోని ప్రభుత్వం



డిగ్రీ కళాశాల ఏర్పాటు గురి ంచి ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. ఈ విషయమై పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులు ఆందోళన చేశారు. చాలా మంది ఇంటర్‌తోనే చదువులకు ముగింపు పలుకు తున్నారు. – లక్ష్మణ్, మద్నూర్

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్

బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అమ లు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తు న్నాయని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ మండలం సోమేశ్వర్, నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని రైతువేదికల్లో జరిగిన రైతుదినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దండగ అనుకున్న వ్యవ సాయాన్ని కేసీఆర్ పండుగలా మార్చారన్నారు. కేసీ ఆర్‌తో వెన్నంటే ఉంటూ వ్యవసాయ శాఖ మం త్రిగా పని చేసిన ప్రస్తుత స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతు కష్టాలను చూసి ప్రత్యేక పథకాలను ప్రవేశ పెట్టేలా చేశారన్నారు. అనంతరం జిల్లా వ్యవ సాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆరుగాలం శ్రమ- అకాల వర్షాల పాలు చేద్దా మా..?అనే వాల్ పోస్టర్లతో పాటు మన తెలం గాణ- దేశానికే అన్నపూర్ణ అనే కరపత్రాలను ఆవి ష్కరించారు.

కులవృత్తుల అభివృద్ధికి చేయూత అందిస్తాం

- బీజేపీ నేత వెంకట రమణారెడ్డి



భూమిపూజ చేస్తున్న బీజేపీ నేత రమణారెడ్డి

భిక్కనూరు: కులవృత్తులకు ఆదరణ తగ్గడం వల్ల దానిపై ఆధారపడి జీవిస్తున్నవారికి ఇబ్బందులు కలుగుతున్నాయని బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శని వారం ఆయన భిక్కనూరు మండల కేంద్రంలో కు మ్మరి సంఘం భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులవృత్తులకు ఆదరణ కల్పించారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే కులవృత్తులకు చే యూతను అందిస్తామన్నారు. బీజేపీ మండలాధ్య క్షుడు రమేశ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గెరుగంటి నర్సిం లు, నేతలు నర్సింలు, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విరాళం ఇస్తామని చెప్పి పార్టీ కండువాలు కప్పారు



భిక్కనూరు: సంఘం భవన నిర్మాణానికి విరాళం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నేతలు పార్టీ కండువాలు కప్పారని భిక్కనూరు బోయిన పాండి సంఘం అ ధ్యక్షుడు లింగం ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ..భవన నిర్మాణానికి మాజీ మంత్రి షబ్బీర్ రూ.లక్ష ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పి ఫామ్ హౌజ్‌కు తీసుకెళ్లారని, వద్దన్నా వినకుం డా తమ మెడలో పార్టీ కండువాలు వేసి ఫొటోలు వీడియోలు తీశారన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలో చేరలేదన్నారు. కాంగ్రెస్ నేతలు ఇలా మోసం చేయడం వారికి తగదన్నారు. బోయిన పాండి సం ఘం ప్రతినిధులు బోయిని నరేశ్, గుండె గిరి, తది తరులు పాల్గొన్నారు.

బీజేపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శిగా సైఫుల్లా ఖాన్

బిచ్కుంద(జుక్కల్): బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా సైఫుల్లాఖాన్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఎన్‌సీఎం సభ్యుడు సయ్యద్ షహ జాది తనకు నియామకపత్రాన్ని అందజేసినట్లు సైఫుల్లాఖాన్ శనివారం తెలిపారు.

కేదార్‌నాథ్ టు శ్రీశైలం



మద్నూర్(జుక్కల్): అస్సాం రాష్ట్రానికి చెందిన 25 ఏళ్ల యువకుడు కరణ్ సూత్రాధర్ దైవచింతన కోసం ఏడు నెలలుగా సైకిల్ యాత్ర చేపడు తున్నాడు. శనివారం మద్నూర్ నుంచి శ్రీశైలం క్షేత్రానికి వెళ్తున్న ఆయనను సాక్షి పలకరించింది. కరణ్ మాట్లాడుతూ.. 2022 నవంబర్ 3న పశ్చి మబెంగాల్‌లోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి సైకిల్ యాత్ర ప్రారంభమైందని, మద్నూర్ మీదుగా శ్రీశైలం దేవస్థానానికి చేరుకుంటానని తెలిపారు. నిత్యం 100 కిలోమీటర్లు ప్రయాణించి దారిలో ఉన్న ఆలయాల్లో నిద్రిస్తానని చెప్పారు.

సమాచారం..

■ నేటి నుంచి పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కామారెడ్డి రూరల్: అడ్లూరు రెండో వార్డులో ఆదివారం నుంచి మంగళవారం వరకు ముత్యాల పోచమ్మ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల రాజు తెలిపారు. ఈ సం దర్భంగా పలు పూజా కార్యక్రమాలు నిర్వహించను న్నారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, బీజేపీ నాయకులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నరసింగ్ రావు తది తరులు పాల్గొంటారని తెలిపారు.

■ నేడు హిందూ సామ్రాజ్య దినోత్సవం

కామారెడ్డి అర్బన్: ఛత్రపతి శివాజీ 350వ పట్టా భిషేక దినోత్సవం సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ఈ నెల 4న ఆదివారం ఉదయం 7 గంట లకు కామారెడ్డి శ్రీసరస్వతీ విద్యా మందిర్‌లో హిం దూ సామ్రాజ్య దినోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు నగర సంఘ చాలక్ కె.స్వామి తెలిపారు. వక్తగా విభాగ సంఘ చాలక్ జె.నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడతారని పేర్కొన్నారు.

■ స్వయం ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి విద్యుత్‌నగర్‌లోని అక్షయ స్వయం ఉపాధి సంస్థలో లేడీస్ టైలర్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ 30 రోజుల కోర్సు ప్రవేశానికి 18 నుంచి 40 ఏళ్ల లోపు మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డైరె క్టర్ శీలం భూపాల్ తెలిపారు. ప్రవేశం పొందిన మహిళలకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలుం టాయని పేర్కొన్నారు. వివరాలకు 7416713338 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఆధ్యాత్మికం

■ లొంక పెరుమాండ్లు ఆలయంలో పూజలు



భిక్కనూరు: మం డల కేంద్రం సమీ పంలో ఉన్న లొంక పెరుమాండ్లు ఆల యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. హన్మాన్ స్వాములు అల్లాడి రమేశ్, కొండూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

■ సలాబత్‌పూర్ ఆలయంలో భక్తుల సందడి

మద్నూర్(జుక్కల్): సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో సందడిగా మారింది. చుట్టు పక్కల గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయంలో నూతన వధు వరులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సత్యనా రాయణ వ్రతాలు చేశారు.

■ వట వృక్షానికి పూజలు



మద్నూర్(జుక్కల్): మద్నూర్, డోంగ్లీ మండ ల్లాలోని కుర్లా, మద్నూర్, డోంగ్లీ, మదన్‌హిప్పర్గ, పెద్ద శక్కర్గ తదితర గ్రామాల్లో వట వృక్షాలకు శని వారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వట పౌర్ణమి సందర్భంగా మహిళలు మర్రిచెట్టుకు పూజలు నిర్వహించి సకల సౌభాగ్యాలు కలగాలని వారు వేడుకున్నారు. అనంతరం నైవేద్యాలను సమ ర్పించారు.

■ పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ మంత్రి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): అన్నారంలో శనివారం జరి గిన ఉమా రామేశ్వర ఆలయ ప్రతిష్ఠ మహోత్సవా నికి మాజీ మంత్రి మాజీ షబ్బీర్ అలీ హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారి ఆశీ స్సులు మనందరిపై ఉంటాయని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరు కున్నానని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాం త్ రెడ్డి, తదిదరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వ్యాసరచన పోటీలు పెట్టారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 9న బహుమతులు అందజేస్తామన్నారు.

తాడ్కోల్‌లో రక్తదాన శిబిరం

బాన్సువాడ రూరల్: తాడ్కోల్‌లో శనివారం ఉత్సవాలను పురస్కరించుకుని పలువురు అధికారులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఇండి యన్ రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తాడ్కోల్ సహకార సం ఘం చైర్మన్ గంగారాం, సర్పంచ్ రాజమణి, ఎంపీటీసీ ఇందిర పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుడికి సన్మానం

పిట్లం(జుక్కల్): మండల కేంద్రానికి చెందిన ఉద్యమకారుడు రాములును శని వారం మండల కాంగ్రెస్ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రాజు మాట్లాడుతూ.. ఉద్యమం సమయంలో తెలంగాణ కోసం పోరాడి జైలుకెళ్లిన ఉద్యమకారుడు రాములు అని కొనియా డారు. నాయకులు రాంరెడ్డి, మొహ్మద్, కృష్ణమూర్తి, ఫిరోజ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

నిజాంసాగర్(జుక్కల్): రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీ ట వేశారని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నా రు. శనివారం జుక్కల్ మండలం హంగర్గ రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొ న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయం దండగైందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రైతులు పండుగలు చేసుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నేతలు నీలుపటేల్ ఉన్నారు.

పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి

- జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు



మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్మన్ రాజు

నిజాంసాగర్(జుక్కల్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాల్లో వందేళ్ల అభివృద్ధి జరి గిందని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలి చాయని ఆయన పేర్కొన్నారు. శనివారం గున్కుల్ క్లస్టర్ రైతు వేదికలో రైతు దినోత్సవ సంబరాల్లో ఆయన మాట్లాడారు. రైతును రాజు చేయడం లక్ష్యంగా రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారన్నారు. అలాగే అచ్చంపేట, ఒడ్డేపల్లి, గాలీపూర్ రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీల చైర్మన్లు వాజిద్ అలీ, నర్సింహారెడ్డి, ఒంటరి కల్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రాణాలు హరిస్తున్నా చర్యలు శూన్యం



దీక్షలో కూర్చున గంగపుత్ర సంఘం ప్రతినిధులు

భిక్కనూరు: ప్రజల ప్రాణాలు హరిస్తున్న ఎంఎస్ ఎన్ కెమికల్ కంపెనీపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని కాచాపూర్ గ్రామ గం గ పుత్ర సంఘం అధ్యక్షుడు గౌటే భిక్షపతి, ప్రధాన కార్యదర్శి జోగు స్వామిలు అన్నారు. శనివారం కా చాపూర్‌లో ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 40వ రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో గ్రామా నికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు కూర్చుని తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం ప్రతినిధులు బురిగారి ఎల్లయ్య, రా జనర్సు, గౌటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రాణి

పెద్దకొడప్‌గల్(జుక్కల్): దశాబ్ది ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఎంపీడీవో రాణి సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉత్సవాలలో చేయాల్సిన కార్యాచ రణ గురించి పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్ లకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఎంపీవో సూర్యకాంత్, ఐకేపీ ఏపీఎం రవీం దర్, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన



ధర్నా చేస్తున్న మహిళలు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): తాగు నీరు రావడం లేదని మండలంలోని విఠల్ వాడి గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో సర్పంచ్ ఇంటి ముందు ఆందోళనకు దిగారు. ఇంట్లో అవసరాలకు, తాగడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులకు సమస్య గురించి విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగు నీటి ఎద్దడిని పరిష్కరించాలని కోరారు. గ్రామ కార్యదర్శి రాజురెడ్డి ఈ సమస్యపై వివరణ ఇస్తూ.. మిషన్ భగీరథ పైపులైన్ పగిలి కాలనీవాసు లకు నీళ్లు రావడం లేదన్నారు. గ్రామంలో నాలుగు బోర్లు వేశామని, కాని జెట్ పంపు ఒక్కటే ఉండటం వల్ల ఇబ్బంది ఎదురవుతోందన్నారు. ఎంపీపీ ప్రతాప్ రెడ్డితో మాట్లాడి ఈ రోజే సమస్యను పరి ష్కరిస్తామని అన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



లక్ష్మాపూర్‌లో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సోమేశ్వర్ రైతు వేదికకు ఎడ్ల బండ్లపై వస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. రైతులతో కలిసి అధికారులు, ప్రజాప్రతి నిధులు జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్తమ రైతులను ఈ సంద ర్భంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతు లకు చేస్తున్న మేలు గురించి ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం రైతులతో మాట్లాడిం చారు. ఉత్తమ రైతులను సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్



పుల్కల్‌లో ఉత్తమ రైతులకు సన్మానం



రాజంపేటలో ఎండ్ల బండ్లతో ర్యాలీ..